జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 30 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 4




## ప్రతీ ఒక్కరికి ఉపాధి పనులు కల్పించే ప్రణాళికలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :** ప్రతీ ఒక్కరికి వీబీజీ రాంజీ ద్వారా ఉపాధి పనులు కల్పించనున్నట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం వీబీజీ రాంజీ ప్లానింగ్ కార్యక్రమం ను నిర్వహించారు. తొలుత పంచాయతీ మ్యాప్ ను పరిశీలించారు. గ్రామ మ్యాప్ ను రంగుల ముగ్గు ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... వీబీజీ రాంజీ పథకం ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో పని చేసే ప్రతీ ఒక్కరికి పని కల్పించేలా ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి

మిగతా 2 లో...




# ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి రవాణా వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఏర్పాటు
- 7 రకాల సన్నరకం ధాన్యానికే క్వింటాకు రూ.500 అదనపు ప్రోత్సాహకం
- వర్షం నుంచి ధాన్యాన్ని రక్షించుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖరీఫ్ (వర్షాకాలం) 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావుతో కలిసి సమీక్షించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నాణ్యత, రవాణా, నిల్వ, మౌళిక వసతులు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతానికి భిన్నంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం కొనుగోలు కేంద్రాల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డుల్లోని గోదాములకు లేదా గుర్తించిన ఫంక్షన్ హాళ్లకు, రైస్ మిల్లుల్లోని ఖాళీ ప్రదేశాలకు ధాన్యాన్ని తరలించాల్సి ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ముందుగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు.బ్యాంకు గ్యారంటీలు చెల్లించి, గతంలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యం డెలివరీని పూర్తిచేసిన రైస్ మిల్లులకే భవిష్యత్తులో ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లర్ల పాత్ర

మిగతా 2 లో...

# రక్తదానం... ప్రాణదానం



- స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో డీఎంహెచ్ఓ డా. రామారావు పిలుపు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు మరియు తలసేమియా వంటి వ్యాధులతో పోరాడుతున్న రోగులకు రక్తం ఎంతో అవసరమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడేందుకు ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రామారావు పిలుపునిచ్చారు.జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం (నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే – అక్టోబర్ 1 సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ జడ్పీ సెంటర్,అలాగే ప్రభుత్వ ఎస్సార్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రత్యేక రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను డా. రామారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం,ప్రాణదానం రక్తానికి ప్రత్యామ్నాయం మరొకటి లేదని, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల

మిగతా 2 లో...

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ మృతి

- నిమజ్జన విధుల అనంతరం జరిగిన ప్రమాదం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** వినాయక నిమజ్జన విధులు ముగించుకుని తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పోలీసు వాహన డ్రైవర్ కొత్తపల్లి రాకేష్ (22) మంగళవారం మృతి చెందాడు. ప్రమాదం జరిగిన అనంతరం తీవ్ర గాయాలతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాకేష్ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందినట్లు సమాచారం.గత గురువారం అర్ధరాత్రి పిండిప్రోలు నుంచి తిరుమలాయపాలెం పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై కూచిపూడి జగదీష్‌తో కలిసి పోలీసు వాహనంలో తిరిగి వస్తుండగా భవాని హోటల్ సమీపంలో లారీ ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఎస్సై జగదీష్‌తో పాటు వాహన డ్రైవర్ రాకేష్ తీవ్రంగా గాయపడ్డారు.

పోలీసు వాహనం సైతం తీవ్రంగా ధ్వంసమైంది.ప్రమాదంలో రాకేష్‌కు తలకు బలమైన గాయాలు కావడంతో తొలుత ఖమ్మంలోని స్తంభాద్రి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

రాకేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విధుల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకోవడం, అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మహిళ సంఘాల పనితీరు పై అధ్యయనం

- కేంద్ర బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :** స్వయం సహాయక సంఘం సభ్యులు ఎలా ఆర్థికంగా నిలబడుతున్నారు...తీసుకున్న రుణాల ఏ వ్యాపారం పై పెడుతున్నారు...రుణాలు తీసుకుని యూనిట్ల పని తీరు ను కేంద్ర బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో వన్ స్టాప్ ఫెసిలిటి (ఓఎస్ఎఫ్) నిధులు రూ.2 లక్షల రుణం తీసుకుని సహాస్ర కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ మరియు మగ్గం వర్క్ కేంద్రం ను కేంద్ర బృందం పరిశీలించింది. నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (ఎన్ఐఆర్డీ) శిక్షణ పొందుతున్న త్రిపుర, నాగాలాండ్, మహారాష్ట్ర, అస్సాం, మిజోరం రాష్ట్రాలకు చెందిన అధికారులు శిక్షణ లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు మొత్తం 32 మంది క్షేత్ర స్థాయి లో పరిశీలనకు వచ్చారు. కేంద్రంనిర్వహాకులు మరికంటి ఉమారాణి తో కేంద్రం బృందం ముచ్చటించారు. తీసుకున్న రుణం ఎంత...దానిని ఎలా ఖర్చు పెట్టారు. యంత్రాలు ఖరీదు ఎంత... ఇప్పుడు ఉపాధి ఎలా ఉంది...మీరెంత మందికి ఉపాధి కల్పిస్తున్నారు... ఓఎస్ఎఫ్ నిధుల

మిగతా 2 లో...

## మహిళ సంఘాల పనితీరు పై అధ్యయనం



(మొదటి పేజీ తరువాయి...)

వినియోగం వలన ఎలా లబ్ధిపొందుతున్నారు... తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మండల సమాఖ్య తీసుకున్న రుణాలు, వాటితో ఉపాధి మార్గాలు... లబ్ధి ఇతరత్రా అంశాల పై సంఘంసభ్యులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల యూనిట్ల సందర్శించారు. అనంతరం భక్తరామదాసు ధ్యాన మందిరం ను, బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ రాము, ఐకేపీ డీపీఎం శ్రీనివాస్, నేలకొండపల్లి ఏపీయం సురేందర్బాబు, బీడీఎస్పీలు మల్లెబోయిన పుష్ప, కటికోలా లావణ్య, గ్రామ దీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి ఉపాధి పనులు కల్పించే ప్రణాళికలు



(మొదటి పేజీ తరువాయి...)

యం.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ మాలోత్ కళావతీ, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. ఏపీవో అమ్మాజాన్, పంచాయతీ కార్యదర్శి రవి, వార్డు సభ్యులు ఠాగూర్ రాంసింగ్, జ్యోతిబస్, అయోధ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు. మండలం లోని రాయగూడెం పంచాయతీలో జరిగిన సభలో సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్కుమార్, రాజాబాబు, డేగల వేణు, తీగ హనుమంతు, కోసూరు పానకాలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం... ప్రాణదానం



(మొదటి పేజీ తరువాయి...)

ప్రాణాలను కాపాడుతుందని వివరించారు.అపోహలు వీడండి: 18 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 45 కేజీల కంటే ఎక్కువ బరువు ఉన్న ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు ఎవరైనా ప్రతి 3–4 నెలలకోసారి నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయి ఆరోగ్యం మెరుగుపడుతుందే తప్ప ఎలాంటి బలహీనత రాదని స్పష్టం చేశారు.యువతదే కీలక పాత్ర: సమాజంలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు.అనంతరం విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి రక్తదాన ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పలువురు విద్యార్థులను, యువకులను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేంద్ర, అడిషనల్ డీఎంహెచ్ఓ డా. ఎల్. ప్రవీణ, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. శంకర్,డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ ప్రతినిధి నాగయ్య,కళాశాలల అధ్యాపక బృందం, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి...)

లేకుండానే ముందుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నందున, ధాన్యం నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఒక రోజులో కొనుగోలు కేంద్రం నుంచి ఎన్ని బస్తాలను రవాణా చేయగలుగుతారో అంత పరిమాణంలోనే ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు.రైస్ మిల్లుల మాదిరిగానే ధాన్యం నిల్వ చేసే గోదాముల వద్ద కూడా వేయింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి, బరువు పరిశీలించిన అనంతరం ధాన్యాన్ని దించుకోవాలని తెలిపారు.ప్రతి లారీ, ట్రాక్టర్ తదితర ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక యాప్ ద్వారా అన్ని వాహనాల రవాణాను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.7 రకాల సన్నరకం ధాన్యానికే రూ.500 అదనపు ప్రోత్సాహకం ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల ధాన్యాలను BBT 5204, RNR 15048, HMT SONA, JAI SRI RAM, KNN 1638, WGL 44, KNN 7715 మాత్రమే సన్నరకంగా పరిగణించి, వాటికి క్వింటాకు అదనంగా రూ.500 ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు. ఈ ఏడు రకాల ధాన్యం నమూనాలను ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సూచించారు.గ్రేడ్ ఎ ధాన్యానికి క్వింటాకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,441 ధర ఉండగా,గుర్తించిన



ఏడు రకాల సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 ప్రోత్సాహకం కలిపి క్వింటాకు రూ.2,961 లభించనున్నట్లు తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ధాన్యంలో తేమ శాతం, ఇతర వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ శాఖకు చెందిన ఏఈఓ లేదా ఒక వాలంటీర్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు కూడా సన్నరకం ధాన్యాన్ని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ బృందం సన్నరకం ధాన్యం రకాన్ని ధృవీకరించాలని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి 325 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జిల్లాలో ఖరీఫ్ సీజన్ కోసం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 1, 2026 నుంచి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించి నట్లు తెలిపారు.నవంబర్ 15 నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం ప్రారంభమయ్యే అవకాశం ఉందని, డిసెంబర్ లో ధాన్యం రాక మరింత పెరుగుతుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జనవరి వరకు కొనుగోలు కేంద్రాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.సన్న, సాధారణ రకం ధాన్యానికి ప్రత్యేక ప్రదేశాలు, ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నరకం, సాధారణ రకం ధాన్యానికి ప్రత్యేకంగా ప్రదేశాలను గుర్తించి స్పష్టమైన డిమార్కేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నవంబర్లో తుపాన్ల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజూ ధాన్యం పై టార్పాలిన్ కప్పడం తప్పనిసరిగా చేయాలని అన్నారు.మౌళిక వసతులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించవద్దు.ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, డిజిటల్ తదితర అవసరమైన మౌళిక వసతులు అందుబాటులో ఉన్న తర్వాతే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా లని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలోని 325 కొనుగోలు కేంద్రాలకు అవసరమైన పరికరాల లభ్యతను పరిశీలించి, కొరత ఉన్న పరికరాలను వెంటనే సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం నాణ్యతా ప్రమాణాలు ధాన్యం కొనుగోలు సమయంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మట్టి పెడ్డలు, రాళ్లు గరిష్ఠంగా 1 శాతం, చెడిపోయిన, రంగు మారిన,మొలకెత్తిన,పురుగుతిన్న ధాన్యం 5 శాతం, పూర్తిగా తయారుకాని, ముడుచుకుపోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకాల మిశ్రమం 6 శాతం వరకు ఉండాలని, తేమ శాతం గరిష్ఠంగా 17 శాతం ఉండాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అంతకుముందు కొనుగోళ్లు, లోడింగ్, ఆన్లోడింగ్ లపై రూపొందించిన సిపిఎస్ యాప్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డీసీఓ గంగాధర్, డిఎం సివిల్ సప్లయిస్ మల్లికార్జున్,మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వేజ్ నాన్-వెజ్ మార్కెట్లో ప్రమాదకరంగా త్రాడులు , వైర్లు

- పట్టించుకోని మార్కెట్ నిర్వాహకులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగరంలోని సమీకృత వేజ్, నాన్–వెజ్ మార్కెట్లో వినాయక చవితి వేడుకల సందర్భంగా మండపానికి ఏర్పాటు చేసిన పురికొస త్రాడు,వైర్లను పండగ పూర్తయినా ఇప్పటివరకు తొలగించకపోవడం పట్ల మార్కెట్కు వచ్చే వినియోగదారులు, వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వినాయక మండపం కోసం కట్టిన వైర్లు, తాడు ముక్కలు మార్కెట్ ప్రాంగణంలో ఎక్కడబడితే అక్కడ కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి.మార్కెట్ కు నిత్యం వందలాది మంది ప్రజలు కూరగాయలు, కొనుగోలు చేయడానికి వస్తుంటారు. ఈ క్రమంలో రాకపోకలు సాగించేటప్పుడు, టూ వీలర్లపై వచ్చే వాహనాల చక్రాలకు ఈ త్రాడు లు చుట్టుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.పలువురు ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడే ప్రమాదం ఏర్పడుతోందని వాపోతున్నారు.గణేష్ ఉత్సవాలు ముగిసి రోజులు గడుస్తున్నా, మార్కెట్ నిర్వహణాధికారులు (నియామకులు) మాత్రం ఈ వైర్లను తొలగించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే స్పందించి, మార్కెట్ ప్రాంగణంలో చెల్లాచెదురుగా ఉన్న వైర్లను, ఇతర వ్యర్థాలను తొలగించి మార్కెట్ను సురక్షితంగా మార్చాలని ప్రజలు, వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన పోలీస్ సేవలు అభినందనీయం

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు



**మధిర ప్రజా జ్యోతి** మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం మాములూరు గ్రామంలో ఇటీవలపాముకాటుకు గురైన బాలికను సకాలంలో రక్షించి, ఆసుపత్రికి తరలించి బాలిక ప్రాణాలు కాపాడడంలో కీలకంగా వ్యవహరించిన ఎర్రిపాలెం ఏఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖర్ ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు మంగళవారం మధిరలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రమాద సమయంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో స్పందించి బాలిక ప్రాణాలను కాపాడేందుకు ఏఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖర్ సిబ్బంది ఉపేందర్ కృష్ణ శివ చంద్రశేఖర్ ల కృషిని డాక్టర్ కోటా రాంబాబు అభినందిస్తూ విధి నిర్వహణతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం అభినందనీయమనీ. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు చూపుతున్న సేవా దృక్పథం పోలీస్ సేవలు ప్రశంసనీయమ ని డాక్టర్ కోటా రాంబాబు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏఎస్ఐ శాలువాతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శ్యాం సుందర్ నవ శకం ఫౌండర్ మేకల రమేష్ గుండ్ల రత్నబాబు చింతరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతం




**కారేపల్లి, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సింగరేణి మండల స్థాయి సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీడీవో బి. పద్మ అధ్యక్షతన మండల స్పెషల్ ఆఫీసర్ ఎ.ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల స్థాయి అధికారులు వారి యొక్క నివేదికలతో ఈ సమావేశంలో పాల్గొన్నారు. అధికారులు వారి యొక్క ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. కొందరు సర్పంచులు వారి యొక్క గ్రామంలో ఉన్న సమస్యలను మండల సాయి అధికారులకు సభాముఖంగా తెలిపారు, సర్పంచులు తెలిపిన సమస్యలను త్వరలో పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తామని అధికారులు తెలిపారు. వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు లేవనెత్తినటువంటి సమస్యలను వచ్చే సమావేశంలోపు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఉపాధి హామీ జాబ్ కార్డ్స్ కొత్తవి ఇవ్వవలసిందిగా సర్పంచులు సమావేశంలో అధికారులను కోరారు. ఎవరైతే అర్హులు ఉన్నారో వాళ్లు అప్లై చేసుకుంటే వెంటనే కార్లు మంజూరు చేస్తామని విబిజీ రాంజీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి వెంకటేశ్వర్లు ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎంఈఓ డీ.జయరాజు, సిడిపిఓ కే. ఉమా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏపీఎం, పి.వెంకటేశ్వర్లు, ఏపీవో బి. కోటేశ్వరరావు, వివిధ మండల శాఖ ఏఈలు, అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్ర ఓటర్లు గా నమోదు చేసుకోండి

- మండల కాంగ్రెస్ అధ్యక్షలు తోటకూరి రాంబాబు



**కారేపల్లి, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి :** ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు త్వరలో జరగనుందున రాష్ట్ర ఎన్నికల సంఘం నూతన పట్టభద్రుల ఓటర్ల నమోదుకు నోటిఫికేషన్ జారీ చేసింది, సింగరేణి మండలం లో నీ పట్టభద్రులందరు తమ ఓట్లను మీసేవ, ఆన్లైన్ సెంటర్ లలో నమోదు చేసుకోవాలని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూరి రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల నమోదు సమయం లో పట్టభద్రులు ఫారం 18 లో నమోదు చేసుకోవాలి, ఓటు నమోదు కొరకు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ ,పాస్ ఫోటో, సెల్ ఫోన్ నెంబర్ తో ఆన్లైన్ చేయించుకోవాలి. ఓటు నమోదు కొరకు సెప్టెంబర్ 28 నుండి నవంబర్ 08– 2026 వరుకు చేసుకోవాలని కోరారు.

## అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోండి




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :** ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఓటరు నమోదు కు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ నమోదు చేయించుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఓటరు జాబితా తయారీకి అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. 2026 నవంబర్ 1 నాటికి అర్హత తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. పట్టభద్రుల ఓటర్ల జాబితా లో తమ పేర్లు నమోదుకు దరఖాస్తు కు చేసుకోవాలని సూచించారు.నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండి 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్లకు ముందు యూనివర్సిటీ నుంచి డిగ్రీ లేదా సమానమైన విద్యార్హత పొందిన వారు ఓటరు గా నమోదుకు అర్హులని అధికారులు తెలిపారు. ఇందు కోసం ఫారం 18 ను 2026 నవంబర్ 6 వ తేది లోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద సమర్పించాలని సూచించారు. ఆన్లైన్ లో కూడ దాఖలు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా లో పేరు ఉన్న పట్టభద్రులు కూడ కొత్తగా నిర్ణీత ఫారం లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నమోదు కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కె.నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్ రావు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు రామారావును పరామర్శించిన నాయకులు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :** మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి రామారావు గత నాలుగు రోజులుగా జ్వరం తో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి రామారావు ను పరామర్శించారు. ఆయన నివాసం రాయగూడెం లో పరామర్శించారు. ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు .ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్ sk మస్తాన్, నరేంద్ర,బోయిన బ్రమ్మం,బోయిన లక్ష్మినారాయణ, సారధి తదితరులు.

## ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిట్టిబాబు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా ఎన్.చిట్టిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ

**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** మండలంలోని వేపకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, కుటుంబ సభ్యులు, స్నేహితులను కూడా వాటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఆరోగ్యకరమైన, బలమైన, సంపన్న భారతదేశ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గాయత్రి, ఉపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు రాణి, ప్రమీల పాల్గొన్నారు.



## రేగులగూడెంలో విబిజి రాంజీ పై అవగాహన సమావేశం

- సర్పంచ్ మోతి వీరస్వామి



**కారేపల్లి, సెప్టెంబరు 29, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామంలో మంగళవారం వి బి జి రాంజీ పై మొదటి గ్రామ సభ సర్పంచ్ మొతి వీరస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విలేజ్ మ్యాపింగ్ వేసి గ్రామమునందు చేయవలసిన పనుల గురించి గ్రామ ప్రజలకు పూ ర్తి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఈసం రవి, రైతులు,గ్రామ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ పథకం కింద పత్తి రైతులకు శిక్షణ



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో రైతులకు పత్తి పంటలో చీడపీడలు, తెగుళ్ల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, వైరా శాస్త్రవేత్త డాక్టర్ పావని పత్తి పంటలో ప్రధానంగా వచ్చే చీడపీడలు మరియు తెగుళ్లను గుర్తించడం, వాటి నివారణ, సమగ్ర సస్యరక్షణ చర్యలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.పత్తి పంటలో చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, శాస్త్రీయ పద్ధతుల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అవసరానికి అనుగుణంగా సిఫారసు చేసిన మందులను మాత్రమే వినియోగించాలని, పంటలో పురుగు మందుల వాడకంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనంతరం పత్తి పంటను సందర్శించి, రైతులకు ప్రతి పంటలో వినియోగించే మొక్క పెరుగుదల నియంత్రకాలు సబ్సిడీలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి ఏడీఏ రాజేష్ గారు, కేవీకే శాస్త్రవేత్త పావని , సర్పంచ్ బుర్ర కృష్ణ , మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , ఏఈఓ జానీ రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 1న జాబ్ మేళ్లా

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు
- ఉపాధి కల్పన అధికారి ఎన్ మాధవి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అక్టోబర్ 1 న గురువారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళా స్థానిక టీటీడీసీ హావేలీ రెస్టారెంట్ ఎదురుగా లో చేపడుతున్నట్లు అన్నారు. ఫ్లిప్కార్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, డెలివరీ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మొత్తం ఖాళీలు 20 వున్నట్లు, విద్యార్హత పదో తరగతి ఉత్తీర్ణత లేదా ఆపైన ఉండాలని, వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్య ఉన్న పురుషులు /మహిళలు అర్హులని, జీతం నెలకు 17,000 రూపాయలు ,ఇన్సెంటివ్ లు ఇవ్వబడతాయని ఉపాధి అధికారిణి అన్నారు. అభ్యర్థులకు తప్పనిసరిగా ద్విచక్ర వాహనం ఉండాలని, ఖాళీలు ఖమ్మంలోనే ఉంటాయని, అర్హత, ఆసక్తి ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో అక్టోబర్ 1 న గురువారం ఉదయం 10.00 గంటలకు టీటీడీసీ వద్ద జరిగే జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లాలో నూతన నాయకత్వాన్ని తయారు చేస్తూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తున్నాం

- **యువజన కాంగ్రెస్ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ వెల్లడి**




**ఖమ్మం, ప్రజా జ్యోతి** యువజన కాంగ్రెస్ ను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ, నూతన యువ నాయకత్వాన్ని తయారు చేయడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్ తెలిపారు.యువజన కాంగ్రెస్ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో భాగంగా ఖమ్మం జిల్లాలో గత ఆరు నెలలుగా నిర్వహించిన కార్యకలాపాల నివేదికను యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్ చార్జ్ మనీష్ శర్మ మరియు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో వేజెండ్ల సాయికుమార్ సమర్పించారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయి మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పనిచేశామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూడా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చురుకుగా పనిచేస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి యువజన కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో యువతను భాగస్వాములను చేస్తూ నూతన నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని సాయికుమార్ వెల్లడించారు.ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమర్పించిన నివేదికను పరిశీలించిన యువజన కాంగ్రెస్ జాతీయ ఇన్ చార్జ్ మనీష్ శర్మ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి వేజండ్ల సాయి ను అభినందించారు.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన మండల స్పెషల్ అధికారి



**కారేపల్లి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు మంగళవారం మధ్యాహ్నం భోజనంను మండల స్పెషల్ అధికారి అగు జిల్లా వెల్ఫేర్ అధికారి ఏ. ప్రమీల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వంట గదులను పరిశీలించి వంట చేసే వారితో మాట్లాడుతూ రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా తిరిగి విద్యార్థుల బాత్రూంలను, గదులను పరిశీలించి విద్యార్థు లతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ఉపాధ్యాయులు విద్యా బోధన ఎలా చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పిన సమాధానంతో డి డబ్ల్యు ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ సాల్మన్ రాజు విద్యార్థుల బాతు రూములు సరిగా లేవు, పాఠశాల భవనం స్లాపులు పెచ్చులూడిపోతున్నాయి, పాఠశాల చుట్టూ ప్రహరీ లేక విద్యార్థులుఅనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించిన జిల్లా వెల్ఫేర్ అధికారి పాఠశాల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కే. ఉమా, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ వితరణ

- **ఉచితంగా అందజేసిన యుటిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు**



**బోనకల్, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):** ఎన్ఎంఎంఎస్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల సౌకర్యార్థం కొరకు యుటిఎఫ్ ఎమ్మెల్సీ , పోటీ పరీక్షల నిపుణులు కె ఎస్ లక్ష్మణరావు బోనకల్ మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందించిన మెటీరియల్ ను మంగళవారం నాడు జానకిపురం ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోటీ పరీక్షలు హాజరవుతున్న విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఇట్టి మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో రాణించి మెరిట్ స్కాలర్షిప్ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, మండల కార్యదర్శి అల్వాల నాగేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ముంతాజ్ ఖాతమ్, ఉపాధ్యాయులు ఎస్ రామారావు, కాంతారావు రత్నాకర్, మురళి , సత్యానందంతదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకట శ్రీనివాసరావు



**మధిర ప్రజా జ్యోతి** పట్టానికి చెందిన మహంకాళి వెంకట శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయన సేవలను గుర్తించి మహాసభ నాయకత్వం ఈ బాధ్యతలు అప్పగించింది.మధిర ప్రెస్క్లబ్ సహాయ కార్యదర్శిగా కూడా ఆయన జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్క్ల బ్ అభివృద్ధికి అందిస్తున్న సేవలపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రెస్క్లబ్ ప్రతినిధులు, పాత్రికేయులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆర్యవైశ్య సమాజంతో పాటు ప్రజాసేవకు మరింతగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్‌కు ఘన వీడ్కోలు



**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకుని బదిలీపై వెళ్తున్న సీఐ ఉస్మాన్ షరీఫ్‌కు పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. స్టేషన్ ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో సీఐను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన అందించిన సేవలను సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా సీఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. తన పదవీకాలంలో సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని, సమష్టి కృషితో విధులను విజయవంతంగా నిర్వహించగలిగానని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సై,సిబ్బంది పలువురు నేతలు అభినందనలు తెలిపారు.

## పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులుగా సత్య నారాయణ రెడ్డి సుధాకర్ లు ఏకగ్రీవ ఎన్నిక





**మధిర ప్రజా జ్యోతి** స్థానిక రిక్రియేషన్ క్లబ్ లో ఇటీవల జరిగిన పిఆర్టియు మధిర మండల శాఖ సర్వసభ్య సమావేశంలో పిఆర్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావు సమక్షం లో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.విజయ్ అమృతకుమార్, టి.రత్న కుమార్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించి రానున్న రెండు సంవత్సరాలకు మండల అధ్యక్షులుగా చిలుకూరి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా పోలే సుధాకర్ గౌరవాధ్యక్షులు గా కె.శాంతబాబు అసోసియేట్ అధ్యక్షులుగా ఎండి జమీర్, ఎం నాగేశ్వరరావు లను వర్కింగ్ ప్రెసిడెంట్ గా★మల్లెల శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా తెల్ల మేకల శ్రీనివాసరావు, చేడే సతీష్,మర్రి కృష్ణయ్య డి.శ్యామలరావు వివిఎన్ రాజు లను మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా పిడిపి.జ్యోతి మహిళా ఉపాధ్యక్షులుగా టి.అనసూయ, మహిళా కార్యదర్శిగా జి.లలిత కుమారి కార్యదర్సులుగా టి.అజయ్ కుమార్ జి.కేశవులు, కె.నరసింహాచార్యులు కె .కోటేశ్వరరావు ఏకగ్రీవం గా ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి ఉపాధ్యక్షులు రవికుమార్ సీనియర్ పిఆర్టియు నాయకులు కొమ్ము శ్రీనివాసరావు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## భరణిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం



**వేంసూరు, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి** నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో గల భరణిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.వెంకటాపురం సెక్టార్ సూపర్ వైజర్ వసంతరాణి పర్యవేక్షణలో టీచర్ జయకుమారి మరియు మస్తాన్ భీ సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను టీచర్ జయకుమారి ఆయాలు ఉషారాణి బుజ్జమ్మ లు తయారు చేసి ప్రదర్శించారు. పోషక విలువలు కోల్పోకుండా ఆహారాన్ని వండే విధానం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్ లు గ్రామ పెద్దలు మందపాటి మహేశ్వరరెడ్డి సత్యనారాయరెడ్డి పంచాయతీ సెక్రటరీ ప్రధానోపాధ్యాయులు సుగ్నేష్ భరణిపాడు సర్పంచ్ పరసా ప్రసాద్ వార్డ్ మెంబెర్స్ ఆయాలు ఉషారాణి బుజ్జమ్మ సూరమ్మ మారెమ్మ పిల్లలు తల్లి దండ్రులు మొదలైన వారు పాల్గొన్నారు.

## పండితాపురం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు

**కామేపల్లి ప్రజా జ్యోతి 29** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సాకలి మన్యం తండా లో లావుడియా శివ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పింన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మగాని సైదులు మరియు కొమ్మిని పుల్లమ్మ గారిని పరామర్శించడం వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు కృష్ణ ప్రసాద్ ఎలమద్ది అప్పారావు ఆదూరి ప్రసాద్ ఉమ్మడిపూడి వెంకన్న ధర్మ సౌత్ కిషన్ ధరావత్ నాగేశ్వరరావు పసు మూర్తి సత్యాలు అయితే నా బోయిన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

